సాయంత్రం ఐదు గంటలకి ఆఫీసు వదలి, ఐదున్నర కల్లా ఇంట్లో అడుగుపెట్టే కొడుకు ఇంకా రాకపోవడంతో, ఇంట్లోంచి వీధి గుమ్మంలోకి, మళ్ళీ ఇంట్లోకి కాలు కాలిన పిల్లిలా తిరుగుతోంది వాణీధరమ్మ. తన కొడుకు చిన్నప్పట్నుంచీ అంతే. స్కూలు వదిలేకయినా, కాలేజి వదిలేకయినా ముందు ఇంటికొచ్చి కాళ్ళు చేతులు కడుక్కుని తను పెట్టిందేదో తిని తనతో చెప్పి క్లాసుమేట్స్ ఇంటికో, ఆటలకో వెళ్ళేవాడు... ఇప్పుడూ అంతే.. ఆఫీసు నుంచైనా ఇంటి కొచ్చి తనతో కబుర్లు చెప్పి మరీ క్లబ్బుకో, బంతాటకో, బజారుకో లేక షికారుకో వెళ్ళడం అలవాటు.... అలా వెళ్ళే కొడుకు ఏడున్నర అయినా రాలేదు.... ఏమిదైంది... లేదు. పోని ఏ సినిమాకో వెళ్తే చెప్పిందే వెళ్ళడే! ఆఫీసులో మీటింగులు, ఫంక్షన్లు, తోటి వాళ్ళ పెళ్ళిళ్ళు. అవీ అయితే ముందుగానే చెప్పేవాడు ... ... కొడుకు అనుకున్న టైముకు ఇంటికి రాకపోతే వాణీధరమ్మకి ఎందుకో భయమే కాకుండా, కాళ్ళలోంచి వణుకు కూడా పుడుతుంది. తన కొడుకుని తనకి కాకుండా ఎవరైనా చేస్తారేమోనని .. ప్రాణ్‌దేవ్‌కి కూడా తను ఒక్క క్షణం ఆలస్యంగా వెళ్తే తల్లి తన గురించి ఆందోళనపడుతుందని తెలుసు.

తన కొడుకుని తను ప్రాణ సమానంగా పెంచుకుంది. ఎనిమిదిన్నరా. తొమ్మిది..., ఇంకా రాకపోవటంతో ఆమె సహనం నశించి కోపమో దుఃఖమో తెలియకుండా గాభరా పడుతోంది.

ఇంతలో గుమ్మంలో రిక్షా ఆగింది. ఇంట్లో వెలుతురు కొదిగా వీధిలో పడుతోంది. ఆడవాళ్లా ఉన్నారు ....... చేయి పట్టుకుని దింపుతున్నాడు... ... తను ముందు నడుస్తూవుంటే వెనక ఆ అమ్మాయి నడుస్తోంది. నిండు గర్భిణిలా వుంది. వాణీధరమ్మకి మతిపోయింది... గుండె దడదడా కొట్టుకోడం ప్రారంభించింది....... ఇంట్లోకొచ్చేరు, యాంత్రికంగా తనుకూడా లోపలికొచ్చి కొడుకువేపు ప్రశ్నార్థకంగా చూసింది.

అదేమి పట్టించుకోకుండా "అమ్మా ఈ అమ్మాయి మనింట్లోనే ఉంటుంది కొన్నాళ్ళు. మనం ఆశ్రయం ఇవ్వాలి."

తను చెప్పేదేమిటో వినిపించుకోకుండానే "రాధికా ఆ గదిలో నీ పెట్టె అవి పెట్టేస్తాను. నువ్వా గదిలోనే ఉంటూ ఉండు నీకేం భయం లేదు.... నేనున్నాను" ఆమె సరేనన్నట్టు బుర్రూపింది.

ఆ రాత్రి పడుకున్నదన్న మాటేకాని వాణీధరమ్మకి నిద్రపట్టలేదు తన కొడుకు తనకి అన్యాయం చెయ్యలేదుకదా? గత స్మృతులు కదులుతున్నాయి.

* * *

వాణీధరమ్మ పెళ్ళయిన కొత్తలో భర్త. తను ఎంతో అన్యోన్యంగా వుండేవారు. అది చూసి కొంతమంది కళ్లు కుట్టుకున్నాయి. అయినా పాలసముద్రంలాంటి భర్త మనసులో లక్ష్మీదేవిలా తనకి పవిత్రమైన స్థానం ఉందని మురిసిపోయింది, తోటివాళ్ళతో చెప్పుకుని గర్వపడేది.

కాని... పాల సముద్రంలో మంటలు రేగినట్టు తనకి అయిదు సంవత్సరాలయినా పిల్లలు కలుగలేదు, ఎక్కడికి వెళ్ళినా అమ్మలక్కల ప్రశ్నలు వ్యాఖ్యానాలు మనసులో ముల్లుగుచ్చుకొన్నట్లుండేవి. భర్తతో చెప్పిందోనాడు తన బాధ.

భర్త తేలిగ్గా కొట్టిపారేశారు "ఇప్పుడు పిల్లలు లేకపోతే ఏం? కొన్నాళ్లు బావర బందీలేం లేకుండా ఉండొచ్చు... ఇంటి కొస్తే ఏడుపులు. గోలలు. నీ ఏడుపులూ నేను చూడలేను బాబూ... నీ నవ్వు చెదరడం నా కిష్టంలేదు...అలాంటి వాళ్ళని తప్పించుకుతిరుగు. నాకులేనిబాధఇంకెవరికి

# బంధం

చెరుకుపల్లి భవాని



అఖరేసు." నిర్లక్ష్యంఅయిన భర్త వైఖరి.

"ఎవరో అన్నారని తను ఎందుకు చెప్పింది? తనకీ ఆశలు బాగా ఉన్నాయని ఎందుకు చెప్పలేదు? తను ఒకమారు తన స్నేహితురాలైన జానకి ఇంటికి వెళ్ళింది. ఆమెకు ఇద్దరు పిల్లలు. తను పుట్టింటికి వెళ్ళినప్పుడల్లా వెళ్తూనే వుంది. కడుపుతో ఉన్నప్పుడు వాళ్ళ అమ్మ చేసే ఒగుపులూ, భర్త చేసే అపురూపాలు, జానకిలో వుండే హుందాతనం. అబ్బ ఎంత ఆనందం. పిల్లని ఒళ్ళో పెట్టుకుని, నిండుగా పయిట కప్పుకుని దాచుకున్నప్పుడు, బోసి నవ్వుల పాపతో ఊసులు చెప్తున్నప్పుడు ఎన్నో ...ఎన్నో పులకరించే సన్నివేశాలు ఎన్నోచోట్ల చూసింది.

మాతృత్వపు కోరిక తన్నికుడా ఆవరించింది. మొక్కులు, పూజలు, వ్రతాలు మొదలైనవన్నీ అయ్యాయి. అయినా ప్రయోజనం శూన్యం.

చంటి పిల్లలు కనిపిస్తే చాలు ఎత్తుక

ముద్దాసందే వదిలిపెట్టేది కాదు. తన వేపు చూస్తున్న భర్త జాలిచూపులు తట్టుకోలేక పోయింది. కొన్నాళ్ళు.

కాని... కాని అది కొన్నాళ్ళు మాత్రమే. కొన్నాళ్ళయేసరికి భర్త ధోరణి మారడం ప్రారంభం అయింది ... .... ఆ డాక్టరు. ఈ డాక్టరు. ఆపరేషన్‌లు ... ఎన్నో ప్రయత్నాలు జరిగాయి ... భర్త ఎందుకో చిర్రు బుర్రులు, చీదరింపులు కూడా మొదలెట్టారు.

నా స్నేహితుడికి ఇద్దరు పెళ్లై ఈ ఏడు భార్య పురిటికెళ్ళిందని .... తన మేనత్త కొడుకు తన ఈడువాడే. ముగ్గురు బిడ్డలనీ .... ఇదే వరసలో సాగేవి అతని మాటలు.

చల్లని మాటలకి, ప్రేమ చూపులకి ఆక్రోశించే హృదయానికి సమ్మెటపోటులా కొరకొరలు. చేయని నేరానికి భగవంతుడు విధించిన శిక్షకి మనసులోనే బాధపడేది.

కుసుకుతున్న నక్కమీద తాటిపండులా తనమీదకి బాంబు విసరారు-తన భర్త.

వాణీధరమ్మ భర్త స్కూళ్ళ ఇన్‌స్పెక్టరు. ఎప్పుడూ కేంపులు వెళ్ళి వస్తూ వుండేవారు. తన బంధువులున్న ఊరైతే వాళ్ళనికూడా చూస్తూ వుండేవారు. కొత్తలో ఆ సంగతులు భార్యకి చెప్పేవాడు. వాళ్ళ అక్క అమ్మాయమ్మ బాగా నూరిపోసి ఎవరికీ తెలియకుండా రెండో పెళ్ళి చేసింది. ఛర్ర వారం. పదిరోజులూ ఒకప్పుడు నెల్లాళ్ళైనా కేంపునుంచి రాకపోవటం, జీతంతెచ్చి ఇంట్లో పెట్టక పోయినా పై పెచ్చు తన దగ్గరున్నంత మట్టుకు బలవంతాన్నైనా తీసుకుపోవటం జరిగేది. తన్నీ బాధలకి గురిచేసిన భగవంతుడినే అనేదికాని ఏం చెయ్యలేక ఏడ్చేది.

కొన్ని ఒంటిమీద నగలుకూడా తీసుకున్నాడు. ఎంతో అభిమాన మున్నట్లు ప్రేమ వొలకపోస్తే తను కరిగిపోయి అడిగినా ఇచ్చింది. చేతిలో పడగానే మళ్ళీ వెళ్ళిపోయేవాడు.

తనలో శక్తి చల్లబడుతోంది. ఎప్పుడూ నిద్రపోవాలనిపిస్తుంది. ఏ పనీ చెయ్యాలనిపించదు. రెండు చక్రాల బండికి ఒక చక్రం కుంటుపడితే బండి లాగడం కష్టం అలాగే తన పరిస్థితి తయారయింది.

"అలా ఎప్పుడూ పడుకో పోతే. ఏ డాక్టరు దగ్గరకో తగలడకూడదూ; ఛీ! ఛీ! చీకటి కోణంలాంటి కొంప."

భర్త చిరాకుకి తన పరాకుకి సరిపోయింది.

భర్త ఊళ్ళో లేకపోవడంతో ఆ రోజు పొద్దుటనుంచి తను లేవలేదు. మనసు పరిపరి విధాల ఆలోచనలో పడింది. పక్కావిడ, "వాణమ్మా.... వాణమ్మా" అని ఎప్పటినుంచో పిలుస్తున్నా తను నిద్రపోకపోయినా పరధ్యానంలో వినిపించుకోలేదు. మళ్ళీ గట్టిగా అరిచి. బాదింది. గాభరాగా వెళ్ళి తలుపు తీసింది. ఆమె ఎంతో సానుభూతితో తన్ని బలవంతం మీద డాక్టరు దగ్గరికి తీసుకెళ్ళింది.

తనని తణిఖీ చేసి డాక్టరు చెప్పిన మాటకి క్షణం మైకంలో పడింది.... తను నెల తప్పింది... అంటే గర్భిణీ.... నిజంగానా?.... వేళాకోళం కాదు కదా! అన్న ధోరణిలో మళ్ళీ అడిగింది. ఐదో మాసం అని చెప్పింది. రోజూ ఇంజక్షన్‌లు తీసుకోమంది.

సమయం చూసి భర్తతో చెప్పుదామనుకొంది. భర్త మారొచ్చేమో?.... ఆశ మెరిసింది, పొరుగు ఆవిడకి మాత్రం చెప్పకుండా నీరసంతో మెల్లిగా ఇల్లు చేరింది. ఆమె కాఫీ అది కాచిచ్చి వెళ్ళిపోయింది ఎవరెలావున్నా ఈమెకు మాత్రం తనంటే యెందుకింత అప్యాయత?....అనుకొంది.

మెరిసిన ఆశలోంచి ఉరుము ఉరిమింది ఆ పిడుగు తనమీదే పడ్డది....అంటు భర్త విసిరిన బాంబు పేలింది...ఆ రాత్రి ఇలా

చీకట్లో సమంగా ఇలాగ తన రెండవ భార్యను వెంటపెట్టుకొచ్చాడు. తన భర్త అంటే ...ప్రాణదీప్ తండ్రి.

ఆ తండ్రిలా ఈ కొడుకు చెయ్యలేదు కదా? చస్తే తను సహించగలదా! హుఁ! అసలు బ్రతకగలదా? తను బ్రతుకలేదు. ఈ తరుముతున్న భయాలు తేల్చుకుంటే కాని తను బ్రతకలేదు. మోడులా వున్న జీవితాన్ని బాబు అనే చిగుళ్ళతో ఆశలు పెంచుకుంది.... కూలకూడదు.... కూలితే తను కూలడం ఖాయం....

* * *

ఆత్రుతగా వెళ్ళి నిశ్చింతగా నిదర పోతున్న కొడుకుని లేపింది 'బాబు....' అంటూ.

"ఏమిటమ్మా! అర్ధరాత్రి వేళ... ఏం ఒంట్లో బాగులేదా? ఎందుకలా ఉన్నావు? చెప్పు...." ఆందోళనగా అడిగాడు.

"ఒంట్లో కాదులే. మనసులోనే బాగులేదు.... ఆ అమ్మాయి యెవరో చెప్పు. ఎందుకు తీసుకొచ్చావు?"

తల్లి అనుమానానికి మనసులో జాలి పడ్డాడు, "నీ అనుమానం నేను గ్రహించానమ్మా. నీ కొడుకు చెడ్డవాడు కాడు. నీకు ద్రోహం చెయ్యడు......ధైర్యంగా ఉండమ్మా. నీకే సందేహాలు వద్దు. నిశ్చింతగా ఉండు........ వెళ్ళి పడుకో.....ఆ అమ్మాయినంటె బాగుండదు. ఆమె నా సోదరి సమానం. ఆపదలో ఉన్నవాళ్ళకి ఆశ్రయం ఇవ్వడం నేరమా?....నీ కొడుకు జీవితాన్ని నీ చేతులతోనే నిర్ణయిద్దువుగాని. అది నీకే వదిలేశాను."

చేసేదిలేక వచ్చి పడుకుంది. మళ్ళీ


"విద్య లేకుండా ఉండటంకన్నా, పుట్టకుండా ఉండటం మంచిది,
చెడు విద్య నేర్చుకోవటంకన్నా, విద్యలేకుండా ఉండటమే మేలు"

మీ పిల్లల ఉజ్జ్వల భవిష్యత్తుకు, ఉత్తమ విద్యకు చేరండి.

**పూర్ణా ట్యుటోరియల్ కాలేజి**


**లక్ష్మీపురం, గుంటూరు -2**

ఫోన్ : 21223.

- కోరుకొండ సైనిక స్కూలు ప్రవేశ పరీక్షలకు అత్యుత్తమ స్థాయిలో శిక్షణ.
- నర్సరీ నుండి మెట్రిక్ వరకు అన్ని తరగతులలో క్రమబద్ధమైన బోధన కలవు.

డైరెక్టర్
శ్రీమతి G. సుజాత,
B, Sc., B. Ed.

ప్రిన్సిపాల్
G. పూర్ణచంద్రరావు,
M. A., LL. B., B.Ed.




ఆలోచనల మాలలో పూసలు లెక్క పెడుతోంది ...

*      *

తనభర్త రెండో పెళ్ళి చేసుకున్నారు... నా పీకల మీదకి సవితిని తీసుకొచ్చారు.... తనకీ ఇంటో స్థానంలేదు.

ఎప్పుడు లేని ఆదరణతో భర్త పలకరిస్తూంటె అసహ్యం వేసి మాట్లాడలేదు. తన ధోరణిలో చెప్పుకుపోతున్నారు.

"ఈమె పేరు రమణమ్మ.... చాలా మంచిది... నిన్నెంతో గౌరవంగా చూస్తుంది ... ఈమె వల్ల మనింట్లో వంశం నిలుస్తుంది... అక్క మరీమరీ చెప్పింది.." నసుగుతూ. నసుస్తూ వినయం వలకపోస్తున్నారు, తన మూగతనానికి ఆమెకూడా కొంచెం భయంగా,సంకోచంగా కనిపించింది.

తను గర్భవతి అని భర్తతో చెప్పడం అనవసరం అనుకుంది. ఒక వరలో రెండు కత్తులు ఇమడవు. తన కాపరంలో చిచ్చుపడింది. తనలాంటి స్త్రీ ఏ కారణం చేతనైతేనేమి .... తన జీవితంలో అడుగుపెట్టింది. వాళ్ళకి అడ్డు పుల్లలా తను ఉండకూడదు: తనకి ఆడపిల్ల పుట్టినా మొగబిడ్డ పుట్టినా నా భర్తని చూడ్డానికి కూడా రానివ్వను. ఆ బిడ్డని చూసుకుని నా జీవితం వెళ్ళబుచ్చుతాను అనుకుంటూ నాలుగు రోజులు గడిపింది ముళ్ళమీద వున్నట్టు.

భర్త ప్రవర్తన, సవితి ప్రవర్తనా మారింది. ఇంట్లో తన్నెవరూ గౌరవంగా చూడ్డంలేదు. నిగ్రహించి ఆగ్రహాన్ని మనసులోనే దాచుకుని పుట్టింటికని చెప్పి వచ్చేసింది. ఇరుగు పొరుగువారు తెలిసిన వారు తనమీద సానుభూతి మాటలు అడేశారు.

తనకు ముద్దులొలికె బాబు పుట్టేడు. తన భర్తకి తెలిసి పరిగెట్టుకొచ్చారు. పుత్ర వాత్సల్యం పెల్లుబికినట్టుంది. నన్ను కూడా పలకరించబోయేరు...తను మొహం తిప్పుకుంది నాన్నగారు కసితీరా నాలుగు మాట లన్నారు.

"ఆ బిడ్డ నాకు చెందుతాడు... నా బిడ్డ

కోసం కోర్టులో కేసు పడేస్తాను..." అని బెదిరించారు.

"భార్య ఉండగా రెండో పెళ్ళి చేసు కున్నావని నేనూ పడేస్తాను." అని మా నాన్నగారు అన్నారు. మా నాన్నగారి కబుర్లకు మాటలకి తిరుగు ముఖం పట్టి వెళ్ళిపోయాడు.

తరువాత రమణమ్మకు ఇద్దరాడపిల్లలు

ప్రవేశ రుసుము 50 పైలు మాత్రమే !

త్వరపడండి !

# ఫిల్మ్ క్విజ్ [స్పెషల్ పజిల్]

## రు. 45,000/-లు. గెల్వండి !

ఆల్ కరెక్టుకు : రు. 25,000/-లు; 1,2 తప్పులకు : రు. 15,000/-లు.

20-7-74 లోపు ముందుగా అందిన ఎక్కువ ఎంట్రీలకు రు. 2,000/-; రు. 1,500/-; రు. 1,000/-; రు. 300/-; రు. 200/-; లు. కన్సొలేషన్ బహుమతులుగా పంచబడును.

ముగింపు : 31-7-74 కీసొల్యూషన్ : 6-8-74 జ్యోతి డైలీలో

ఎంట్రీ ఫీజు : 1 ఎంట్రీ 50 పైలు మాత్రమే !

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | మ | న | ను | లు |
| | చి | త్రి | | | |
| స | తి | | | | |
| | | | [illegible] | యం | బం |
| భ | లే | | | గా | డు |
| | | | బు | ల్లో | డు |

నిబంధనలు : 1. ప్రక్క గడులలో 6 అక్షరములతో వచ్చు "తెలుగు చలనచిత్రముల పేర్లు" అసంపూర్తిగా ఇవ్వబడినవి. ఖాళీగడులందు లోపించిన అక్షరములను పూరించిన చాలును. 2. ఒకరు ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును. ఎన్ని బహుమతులైనా పొందవచ్చును. 3. సమాధానములు తెల్లకాగితంపై వ్రాసి పంపవచ్చును. 4. మా సీల్డు సొల్యూషన్‌తో సరిపోలని ప్రతిమాటా ఒక తప్పుగా ఎంచబడును. 5 ఎంట్రీలతో M.O. కట్టిన రశీదు (లేదా) క్రాస్ చేయని I.P.O. గాని తప్పక జత పర్చవలెను. 6. ఒకరి కంటె ఎక్కువ మంది విజేతలున్నచో బహుమతి మొత్తం సమంగా పంచబడును. 7. విజేతల లిస్టు, తరువాతి పోటీ ఎంట్రీ ఫారములకై 25 పైసల పోస్టు స్టాంపులు పంపవలెను.

మీ ఎంట్రీలు M.O. లు క్రాస్ చేయని I.P.O. లు:-

The Manager, **FILM QUIZ**

Mangalavarapupet; RAJAHMUNDRY-533101

గమనిక : అచ్చు ఎంట్రీ ఫారములు వలయువారు 25 పైII ల స్టాంపులు పంపి పొందగలరు.

పుట్టింది, మగ పిల్లలు లేరు ఒకటి రెండు మార్లు కొడుకుని చూడ్డాని కొస్తే తను హూంకరించి పంపేసింది. ఆ యింటికాకి ఈ ఇంటిమీద వాల్డానికి వీల్లేదంది.

ఇప్పుడు తనబాబు ప్రయోజకుడయాడు. తనకి ప్రపంచంలో బాబుతప్ప ఎవరూలేరు. వాడికి మంచి సంబంధంచూసి పెళ్ళి చెయ్యాలి, మనవలు పుట్టాలి. ఇదే తను కోరుకుంటున్నది. ఆ భగవంతుడు సహకరించాలి.

* * *

తెల్లవారుజామున చిన్న మగతనిద్దరలా పట్టింది... పాలవాడి కేకతో తెల్లవారింది. ముగ్గురూ కాలకృత్యాలు ముగించేరు. తెల్లవారేక అమ్మాయి మొఖం తేరిపార చూసింది. యెక్కడో చూసినట్టుంది! నెలలు నిండిన మనిషి. బాగా నీరుపట్టి ఒళ్ళు పొంగినట్టు వున్నాయి. జాలితో నిండిన హృదయంతో చూసింది, తను కూడా ఆడది కనుక.

తొమ్మిది గంటల ప్రాంతంలో కొడుకు సెలవుపెట్టి రాధికని ఆస్పత్రికి తీసుకు వెళ్ళాడు. జాయిన్ చెయ్యాలని డాక్టర్లు చెప్పారు. రెండు మూడు రోజులలో పురుడు రావచ్చని, జాయిన్ చేసిన రాధికకి కావలసినవన్నీ ఇచ్చి ఇంటికొచ్చేడు. జరిగిన సంగతంతా తల్లితో చెప్పాడు. ఆమె ఏం మాట్లాడ లేదు.

సాయంత్రం పేపరు తిరగేశాడన్న మాటేకాని దృష్టి దానిమీదలేదు. రాధిక గురించి ఆలోచిస్తున్నాడు.... రాధికకూడా అమ్మలా మోసపోయింది. మరో స్త్రీ అయితే అమ్మకి వివరంగా చెప్పొచ్చు. కాని రాధిక ఎవరో కాదు అమ్మకి సవతి కూతురు. అంటే మా నాన్నగారి రెండో భార్య పెద్ద కూతురు. తను కాలేజీలో ఉండగా నాన్నగారు వచ్చి నీ ఇద్దరు చెల్లెళ్ళను చూడ్డానికి రమ్మని వాళ్ళు నిన్ను తలుస్తూ ఉంటారని అన్నారు. తను లొంగలేదు ఎన్ని విధాల చెప్పినా ఎక్స్కర్షనుకి వెళ్ళినప్పుడు నాన్నగారు స్టేషన్‌లో కలిసించారు, ఎక్కడుంటున్నారో చెప్పి చెల్లెళ్ళని తీసుకొచ్చి పరిచయం చేశారు. అప్పుడు చూసేడు రాధికని.... నాన్నగారు చేసిన ద్రోహానికి అమ్మ జీవితం నలిగిపోయింది. తను అమ్మను కష్టపెట్టే అలాంటిపని చెయ్యలేడు.... నాకు నాన్న అమ్మా... అన్నీ అమ్మే... అమ్మకి అన్నీ నేనే.... కాని నాన్నగారికి భార్యా పిల్లలు అంతా వున్నారు.... నేను రాలేనని చెప్పాను.... ఆ మాటలు నిలబెట్టుకున్నాను.

ఈ అనుకోని సంఘటన చిత్రమైంది. తన ఆఫీసులో పనిచేస్తున్న వనజ నిన్న వాళ్ళ యింటికి ఒక మాటు రావాలని బలవంతం పెట్టి తీసుకువెళ్ళింది. తోవలో వాళ్ళింట్లో రెండు నిమిషాలు కూచుని వచ్చెయ్యొచ్చు అని వెళ్ళాడు.

అక్కడెదురైన సమస్య వనజ చెప్పింది.

"ఈమె నా స్నేహితురాలు రాధిక. ఆమెకు నీ సహాయం కావాలి."

రాధిక లోపల్నించి వచ్చి అన్నకి నమస్కార పెట్టి మౌనంగా కూర్చుంది. తను చూసి నిస్తుపోయాడు. రాధిక తనకి చెల్లెలవుతుందని చెప్పేడు. తన అమ్మ గురించి కూడా కొంత చెప్పాడు. తన సహాయం అమ్మకి ద్రోహం అని వివరించాడు.

రాధికని లోపలికి వెళ్ళమని కొంచెం నెమ్మదైన స్వరంతో వనజ చెప్పింది. "ప్రాణ్‌గారు, రాధిక అన్యాయానికి గురయింది.... ఎవరో కాదు. తన భర్త తన తోబుట్టువు కలిసి ఆమెకి అన్యాయం చేశారు... నెల్లాళ్ళనుంచి నా దగ్గరే వుంటోంది.... అమ్మకి జబ్బుగా వుందని ఉత్తరం వచ్చింది, నేను తప్పకుండా వెళ్ళాలి....రాధికను ఆసుపత్రిలో చూపించాలి. ఈ సమస్యలో రాధిక ఒక ఉపాయం చెప్పింది. మీరు రోజు ఆఫీసుకి

ఎప్పుడున్నప్పుడు కటకలాంచి చూస్తోందిట... మీకు అప్పచెప్ప వెళ్ళమంటే... మీగురించి రాధికకికూడా తెలుసు. మీ అమ్మగారికి రాధిక మీ చెల్లెలని మాత్రం ప్రస్తుతం చెప్పకండి."

పాపం రాధికని తలుచుకుంటె అమ్మకి ప్రతిరూపంలా కనిపిస్తుంది. రాధికపై జాలి కురిసింది అతనిలో.

చెల్లెలు జయ శలవులిచ్చి నప్పుడల్లా రాధిక దగ్గర కొచ్చేది. బావ మరదళ్ళు సరదాగా హాస్యాలాడుకుంటూ వుండేవారు వరసైన వాళ్ళుకదా అని ఊరుకుంది. ఆ వరస సరసాలు విరసాలైనాయి రాధిక ప్రాణానికి చెల్లెలూ తన భర్త వీధిలో కలుసుకుని షికారుకి, సినిమాలకి వెడుతున్నారని తనకి తెలియలేదు. ఇంటికి చెరోకమారు వచ్చే వారు. చెరోసాకు చెప్పేవారు లేటుగా రావడానికి.

పిళ్ళ వాళ్ళ మాటల సందర్భంలో చూచాయగా చెప్పినా తను తెలుసుకోనలేక పోయింది... ఒకరోజు జయ వాంతి చేసుకుంటుండగా అనుమానం కలిగింది. అయినా వూరుకుంది. ఆ రాత్రి తను నిద్రపోయిందని ఇద్దరూ గుసగుసలాడుకోవడం వింది తను. పర్యవసానం తేటతెల్లమైంది... జయ మూడు నెల్ల గర్భవతి.... తను ఎనిమిది నెల్ల గర్భవతి.

తనకి వళ్ళు మండిలేచి ఇద్దరినీ కసితీరా తిట్టింది. శివమెత్తినట్టు అరిచింది. తన నెత్తి బాదుకుంది. ఇద్దరూ వచ్చి తన కాళ్ళ మీద పడ్డారు క్షమించమని, తప్పయిందని, ఇరుగు పొరుగులు వింటే మొహమెత్తలేమని పరిష్కార మార్గం ఆలోచించాలని.... వాళ్ళిద్దరినీ విదిలించి, ఒక తోపు తోసి. పెట్టె సర్దుకుని స్టేషనుకి బయలు దేరింది.

తండ్రి, తల్లి పెత్తల్లికి చేసిన ద్రోహం తెలిసిన రాధిక అక్కడికి వెళ్ళకుండా స్నేహితురాలి ఇల్లు చేరింది.

రాధిక తన సవితి కూతురని తెలిస్తే అమ్మ బాధపడుతుంది అనుకున్నాడు.



మర్నాడు ఉదయం ఆసుపత్రికి కాఫీ పట్టుకువెళ్ళేసరికి చాలా హడావిడిగా ఉంది రాధిక మంచం దగ్గర. రాధికకు నెత్తురు అవసరం. ఒంటిమీద తెలివి లేకుండా పడుకుని వుంది. వాళ్ళ వాళ్ళ కోసం ఎదురు చూస్తున్నారని నర్సు చెప్పింది. రాత్రి నుంచి చాలా సీరియస్‌గా వుందట. వెంటనే తన నెత్తురు సూట్ అవుతుందేమో పరీక్ష చెయ్యమన్నాడు. పరీక్షచేసి చూశారు. సరిపోయింది. తెలుసున్న వాళ్ళు కనిపిస్తే అమ్మను ఆసుపత్రికి రమ్మని కబురుపెట్టి తను నెత్తురు యివ్వడానికి వెళ్ళాడు...... రాధికను రక్షించా ననుకున్నాడు...తను మైకంలో నిద్రపోతూ...

రాధికకి పురిటినొప్పులు ప్రారంభమయాయి ........వాణీధరమ్మ వచ్చింది. పక్కనుండే రాధికకి ధైర్యంచెప్తూ కూచుంది.

రాధికలో అధైర్యం చోటుచేసుకుంది. వాణీధరమ్మ గారితో చెప్పింది "ప్రాణ్‌దీప్ అన్నయ్య........నాకు.......నెత్తురు ఇచ్చాడు....నా కృతజ్ఞత చెప్పండి........ అన్నయ్యని కష్టపెట్టినందుకు.... క్షమించ

మనండి.... నేనెవరో...అన్నయ్యని అడిగితే.. తెలుస్తుంది...నేనింక బ్రతకను ... నా బిడ్డ...అన్నయ్యా... మీ దగ్గర పెరగాలి.... నా చేతిలో చెయివేసి మాటివ్వండి."

వాణీధరమ్మగారు యంత్రంలా రాధిక చేతిలో చెయ్యివేసింది. కాని ఇదంతా అయోమయంగా తోచింది.

"ఇంక... నేనమైపోయినా..." గబుక్కుని వాణీధరమ్మ రాధిక నోటికి చెయ్యి అడ్డుపెట్టింది. ఇంతలో నర్సువచ్చి రాధికని పురిటి గదిలోకి తీసుకువెళ్ళింది.

.... .. . . ...

ఇవతల ఆతృతగా ఎదురు చూస్తున్న వాణీధరమ్మ దగ్గరకి కొడుకు తూలుతూ వచ్చాడు.

"అమ్మా! రాధక్క ఎలాఉందమ్మా!"

"నువ్వెందుకు వచ్చావు బాబూ పడుకో" అని కొడుకుని వారించింది. కొడుకు నెత్తురు ఇవ్వడం ఆమెకు నచ్చలేదు. కొడుకు నెత్తురు. రాధిక నెత్తురు కలిసిందనగానే మనసు కొంచెం కలుక్కుమంది. సమయాన్నిబట్టి సరుకుని ఊరుకుంది.

నర్సులూ. డాక్టర్లూ చాలా హడావిడిగా ఉన్నారు. ఆపరేషన్ చేసి బిడ్డను తియ్యాలనుకుంటున్నారు... అవి చెవిని పడుతున్నాయి తల్లీ కొడుకులకి.

అది జరీయుమైంది. చిత్రమైన కలయిక కల్గింది. రాధిక ఎవరు?... తను ఎవరు తనెవరో ఋణపడి చేస్తున్నట్టుంది... వాణీధరమ్మ అనుకుంది.

నర్సు పరిగెట్టుకుంటూ వచ్చి ప్రాణ్‌తో ఆడపిల్ల పుట్టిందని. తల్లి పరిస్థితి విషమించిందని. తన్ని అమ్మగార్ని పిలుస్తోందని చెప్పి లోపలికి పరిగెట్టింది. నర్సువెనకాలె ఇదరు లోపలికి పరుగెత్తారు.

రాధిక ఘడియో క్షణమో ఆరిపోయే దీపంలా ముచ్చమటలతో మంచాన్నంటుకుని ఇదరికీ వణుకుతున్న చేతులతో నమస్కరించి. "పాప పెద్దమ్మ దగ్గర పెరగాలి ... అమ్మకి నాన్నగారికి పాప విషయంలో ప్రమేయంలేదు.... అన్నయ్యా.... పాపను ఏ పరిస్థితిలోను వారి దగ్గరికి పంపొద్దు ... రాధిక అభ్యర్ధనలో అమ్మ మాటలు గుర్తుకొచ్చాయి.

"బాబూ నువ్వు నన్నొదిలి పెట్టి మీ నాన్నగారి దగ్గరికి వెళ్ళకు" అంటో. అభ్యర్థనో తెలియని అమ్మ దీన వదనం మళ్ళీ రాధికలో చూస్తున్నాడు.

"నా సంగతి చెప్పి ... అమ్మని క్షమిం...." రాధిక ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి "చె...ల్లా...యి ..." అంటు రెండు చేతులతో మొహం కప్పుకున్నాడు.

"అమ్మా! రాధికకి నూరేళ్ళు అప్పుడే నిండాయా...!" అని వాణీధరమ్మ కంటతడి పెట్టింది. తనెవరో చెప్పలేదు. కాని కొడుకుని "అన్నయ్యా" అని పిలుస్తుంటే తన అనుమానాలు మంచులా విడుతున్నాయి.

రాధిక గురించి తల్లికి అంతా చెప్పాడు దుఃఖము పొర్లి వచ్చింది. "అమ్మా. రాధిక నాలా శాపగ్రస్తురాలమ్మా........ఇలాంటి అవస్థ ఏ స్త్రీకి రాకూడదు. స్త్రీ వినాశనానికి పరోక్ష స్త్రీయే కారణం"

.... ... .... ... ....

దూరంగా చర్చిలో టంగు టంగున గంటలు కొడుతు.. రాధిక కన్నీ ముగించేసు.. కాని పాపని...తనకి విడదీయని బంధంగా వదిలివెళ్ళింది. ఈ పాప మాలా శాపగ్రస్తురాలు కాకూడదు.

పాపకు పాలు పట్టి ఉయ్యాలలో ఊపుతున్నాడు. టెలిగ్రాం అందిన వనజ వచ్చింది. పాపను చూసి దుఃఖం పట్టలేక స్నేహితురాలికోసం ఏడ్చింది.

"వనజా. రాధిక మన ముగ్గురి మధ్యా పాశం బంధించింది. పాపకి తల్లిని నువ్వు తండ్రి ప్రాణ్ అయి పెంచాలి రాధిక మనశ్శాంతి కొరకు ఇది నా కోరిక."

ప్రాణ్ వేపు క్రీగంట చూసిన వనజ సిగ్గుబు పాప ముద్దులలో కలిపేసింది. ★